నేడు ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - మెరకముడదాం : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఏఎంసీ చైర్మన్ నియమించిన నేపద్యంలో మెరకముడిదాం గుర్ల మండ లాలకు సంబంధించి ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్ (చందు) నియమించి నేపథ్యంలో బుధవారం బైరిపురం ఏఎంసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కళా వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నరని. అలాగే కూటమి నాయకులు, అభిమానులు కార్యకర్తలు హాజరు కావాలని మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు హెచ్చరిక

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది సందర్భంగా వాలంటీర్లకు తీపి కబురు అంటూ ఉద్యోగ భద్రత కల్పించి గౌరవ వేతనం 10 వేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి వాలంటీర్లను మోసం చేశారని ఎన్నికల వాగ్దానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలనీ ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక డి.ఎస్.ఆర్ అమర్ భవన్ లో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ అధ్యక్షతన జరిగిన జిల్లా వాలంటీర్ల సమావేశానికి హాజరైన పరుచూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లకు న్యాయం చేస్తామని ఉగాది పండుగ సందర్భంగా తీపి కబురు అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 18 నెలల గడుస్తున్న వాలంటీర్లకు గౌరవ వేతనం బకాయిలు చెల్లించలేదని వాలంటీర్ వ్యవస్థ పై ఒక్కో రోజు ఒక్కో ప్రకటనతో అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఒక పక్క వాలంటీర్ల పని మేము చేయలేము. అని సచివాలయ ఉద్యోగులు ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్త కొనసాగిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోపోతే పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ జిల్లాలో వాలంటీర్ల సమస్యలపై పోరాటం జరుగుతుందని వాలంటీర్ లకు న్యాయం చేసేవరకు వారి పక్షాన పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. బజిల్లా వ్యాప్తంగా వాలంటీర్ల సమస్యలపై మండలాల వారీగా వాలంటీర్లను ఐక్యత చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జడ యుగంధర్, సహాయ కార్యదర్శి కోన శ్రీనివాస్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగభూషణం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రంగరాజు, కార్యదర్శి పురం అప్పారావు, జిల్లా వాలంటీర్ అసోసియేషన్ నాయకులు రవీంద్ర, కృష్ణ మౌళి, గౌరి నాయుడు, మహిళా వాలంటీర్లు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూర వాసు, కోట అప్పన్న, వెలగాడ రాజేష్, ఎఐవైఎఫ్ మన్యం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింహాద్రి కిరణ్, కూరంగి గోపినాయుడు పాల్గొన్నారు.

హత్య ఆరోపణలపై పరిశీలన

ఎస్ఐ ఎల్.దామోదర్‌రావు

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురువల్లి మండలం లోని పురే వలస సమీపంలో నేలబావిలో శవమై తేలిన ఎలకల రాము (26) అనే యువకుడి మరణం పైన వారి తల్లి దండ్రులు బంధువులు వ్యక్త పరుస్తున్న అనుమానాలపై సమగ్ర పరిశీలన జరుపుతున్నామని చీపురువల్లి ఎస్సై దామోదర్ రావు వివరించారు. మంగళవారం నాడు పాత్రికేయులైన మాట్లాడుతూ తమ కుమారుడి సహజ మరణం కాదంటూ వారి తల్లిదండ్రులు వ్యక్తపరిచిన అను మానాల పైన అదే కోణంలో దర్యాప్తు జరుగుతున్న మన్నారు. పూర్తిస్థాయి పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయుటకు కృషి జరుపుతామన్నారు.

శాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు

శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : 1966 విశాఖ ఉక్కు ఆంధ్రులకు హక్కు ఉద్యమం 59 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత దళిత సామాజిక వర్గం చెందిన తాడికొండ మాజీ శాసనసభ్యులు తమనం పల్లి అమృత రావు స్ఫూర్తిని కొన సాగించాలని, తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనను విరమించు కోవాలని, అంబేద్కర్ రైట్స్ ఫోరమ్, ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన కరపత్రాలను శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ 16 ఆగస్టు 2025న విశాఖ స్టీల్ ప్లాంట్ 32 విభాగాలను ప్రైవేటీకరణకు టెండర్ పిలవడం, 16 జనవరి 2025 స్టీల్ ప్లాంట్ కు ప్రైవేటీకరణ భాగంగా 11440 కోట్ల ప్యాకేజీ, చివరికి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 32 మంది ప్రాణత్యాగం చేసిన అమరవీరులను విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరం ద్వారా కూటమి ప్రభుత్వం అవమాన పరుస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రైట్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు భానుమూర్తి, ప్రతినిధులు పిడకల ప్రభాకర్ రావు,ధారాన వెంకటేష్, డోల కోటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, జామి కృష్ణ, చంద ఉమా మహేశ్వరరావు, వంక చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు

సమిత్రా సర్వే పూర్తి చేయాలి : అధికారులకు సూచించిన డీపీఓ

విశాలాంధ్ర - చీపురుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి పంచాయతీల వారీగా నిర్వహిస్తున్న సమిత్ర సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు పంచాయతీ ల కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో డివిజనల్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో చీపురుపల్లి, గరివిడి, మెరక ముడు దాం, గుర్ల, ఆముదాలవలస, వంగర, సంతకవిటి, రాజాం, మండలాల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో రివ్యూ జరిపారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూడు విడతలుగా జరపవలసిన సర్వేలో ఇచ్చిన నివేదిక మేరకు జరిపిన సర్వే వివరాలను పంచాయతీలు వారికి తెలుసుకున్నారు. పెండింగ్ వనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా పంచాయతీ అధికారులకు డిపిఓ సూచించారు. మూడు విడతలుగా జరపవలసిన సర్వేకు సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్నా జిల్లా అధికారులు సంప్రదించి పూర్తిస్థాయిలో సర్వేను ముగించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. గ్రామ కంటాలు, గ్రామాల వారీగా గల నివాసాలు, ఖాళీ స్థలాలకు సంబంధించి సర్వేలో మూడు విడతలుగా నివేదికను సమర్పించాలని ఆయన సూచించారు. సంబంధిత రెవెన్యూ అధికారుల సహకారాన్ని పూర్తిస్థాయిలో తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్, ఏవో ప్రవీణ్ కుమార్, ఏడు మండలాల పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

చింతాడలో 8వ రాష్ట్రీయ పోషకాహార అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బొబ్బిలి : మండలం చింతాడ గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని జాగాన విజయలక్ష్మి ఆదేశాల మేరకు మంగళ వారం సూపర్వైజర్ వై రాజు మరియు కార్యకర్తలు సిహెచ్ అనంత భవాని, ఏ.వరలక్ష్మి, ఎం.శ్రీ లలితా, ఈ పార్వతి, డి.కళ్యాణి, ఎస్ ధనలక్ష్మి లు అంగన్వాడి కేంద్రాల్లో గల చిన్నారులకు తల్లులకు గర్భిణీలకు చిన్నారుల్లో భారీ కాయం నివారణ కోసం తల్లిదండ్రులు పిల్లలకు జింక్ ఫుడ్‌కు దూరంగా ఉంచడం, ఆహార పదార్థాల్లో చక్కెర నూనెలు వినియోగం తగ్గించడం, బాల్యవివాహాలు నివారణ కోసం తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంకురు తిరుపతిరావు, స్కూల్ హెడ్మాస్టర్ షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం, నాటు సారా జిల్లాలో కనపడకూడదు

జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

బెల్ట్ షాప్ నిర్వాహకులపై నాన్ బెయిలబుల్ కేసులు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : సారా, అనధికార మద్యం రహిత జిల్లాగా విజయ నగరం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. అలాగే బెల్ట్ షాప్ లను కూడా గుర్తించి వారి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం ఎక్సయిజ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్.పి తో కలసి అక్రమ మద్యం తయారీ, సరఫరా పై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు గట్టి నిఘా ఉంచాలని, సరిహద్దు గ్రామాల్లో రైడ్స్ చేయాలని, తక్షణమే బెల్ట్ షాప్‌లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ మద్యం పై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ సహకారం తీసుకొని, ఎక్సయిజ్ అధికారులు ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా ఎస్.పి ఏ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ నాటు సారా తయారీ లో వినియోగించే నల్ల బెల్లం విక్రయించే వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. నాటు సారాను తయారు చేసే వారెవరో తెలుసుకొని వారి పై నాన్ బెయిలబుల్ కేసు లు పెట్టాలని తెలిపారు. ఆబ్కారీ శాఖ అధికారులకు పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వమే అక్రమ మద్యం, బెల్ట్ షాప్ లు ఉండకూడదని చెప్పిన తర్వాత ఇక ఆలోచించేది లేదని, ఎవ్వరి పై నైనా కేసు లు పెట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అబ్కారీ శాఖ అధికారి శ్రీనాధుడు, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ చౌదరి, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - గరివిడి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ 1న మండల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు మండల విద్యా శాఖాధికారి పి.రామారావు, డి.అప్పన్న తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల 8, 9, 10 తరగతి విద్యార్థుల కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్ రంగంలో సృజనాత్మకతను పెంపొందించుకునేలా ఈ పరీక్షలు ఉపయోగ పడతాయని చెప్పారు. కార్యక్రమంలో కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రాము, జె.వి.వి ప్రతినిధి ఎ. సత్య శ్రీనివాసు, వలు ఉన్నత పాఠశాలల పి.డి.లు, సి.ఆర్.పి.లు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

క్యాట్ ఒలింపియాడ్1 పరీక్షల్లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నిరంతరపోటీ పరీక్షలతో విద్యార్థులను ముందంజలో నిలబెట్టే శ్రీ చైతన్య విద్యా సంస్థ. స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు క్యాట్, మ్యాట్, చాట్‌లలో తమ ప్రతిభా పాటవాలను మరొకసారి నిరూపించుకొని సంస్థ యొక్క కీర్తిని పెంచారని రీజనల్ ఇంచార్జ్ వి శ్రీనివాసరావు తెలిపారు దీనికి సంబంధించి మ్యాట్స్ లో 68 ప్యాట్లో 35 చాట్లో 71 మొత్తం (174)మంది విజయం పొందినట్లు తెలియజేశారు. ఆయన విద్యార్థులకు అభినందనలను తెలియజేసారు. ఈ సందర్భంగా మరిన్ని వివరాలను తెలియ జేస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ బాబు ఒలింపియాడ్ లో మొత్తం 174 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారని తెలియజేసారు. విద్యార్థులకు తమ అభినందనలను, ఆశీస్సులను అంద జేశారు. అదే విధంగా పరీక్షల్లో విజయాన్ని సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఉపాధ్యాయ వర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎం. విక్రమ్. డీన్లు సూర్యచంద్ర, కే.సత్యనారాయణ, హరికృష్ణ, శేషగిరిలు విద్యార్థులకు అభినంద నలను తెలియజేసి, ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు

అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రామ్ సుందర్‌రెడ్డి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలో గల ఎస్.బూర్జివలస వలస అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం పరిధిలో గర్భిణీ బాలింతలు చిన్నారుల ఆరోగ్య పరి రక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలు కోసం వండే వంటలను రుచి చూసి, పిల్లలుచే రైమ్స్ చెప్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఇందిర పాల్గొన్నారు.

నాణ్యమైన మద్యం అందించడమే ధ్యేయం

అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు

విశాలాంధ్ర - భోగాపురం : ప్రజలకు నాణ్యమైన మద్యం అందించడమే తమ ధ్యేయమని ఎన్‌ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్ర రావు అన్నారు. మంగళవారం భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను అయన సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ సీఐ, ఎస్ఐలతో క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించి, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రజలకు నాణ్యమైన మద్యం అందేలా మద్యం దుకాణాలను తరచుగా తనిఖీలు చేయాలని, అవసరమైతే మద్యం సాంపిల్స్ సేకరించి రీజనల్ లాబొరేటరీ, విశాఖపట్నం పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా అక్రమ మద్యం నిల్వలు లేదా విక్రయాలపై దాడులు నిర్వహించడంతో పాటు వాహన తనిఖీలు, రూట్ వాచ్‌లు నిరంతరం కొనసాగించాలని అధికారులను సూచించారు. వినియోగదారులు నాణ్యమైన మద్యం కొనుగోలు చేస్తున్నారో లేదో స్వయంగా తెలుసుకోవడానికి తమ మొబైల్‌లో "ఎ.పి ఎక్సైజ్ సురక్షా " యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి వినియోగదారు ఈ యాప్‌ను ఉపయోగించాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి.రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

పట్టణ మహిళ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బంగారి రామజ్యోతి నియామకం

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : తెలుగుదేశం పార్టీలో ఎన్నో ఏళ్లుగా క్రమ శిక్షణతో పనిచేస్తూ పార్టీ కార్య కలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న బంగారి రామ జ్యోతి కి పార్టీ అధిష్ఠానం పదవి కల్పించింది. లంకా పట్నం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈమెను పట్టణ మహిళ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియ మించారు. పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధతతో ఉన్న రామ జ్యోతి నియామకాన్ని పార్టీ నాయకులు స్వాగతించారు. ఈ సందర్భంగా విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుకు బంగారి రామ జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన క్షేత్ర సహాయకులు

విశాలాంధ్ర - లక్కవరపుకోట : ఎస్.కోట మండలానికి చెందిన దారపర్తి పంచాయతీకి చెందిన జన్నీ సన్యాసిరావు, పాడి భీమయ్య లు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని మంగళవారంలక్కవరపుకోట తన పార్టీ క్యాంపు కార్యా లయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకులు మాట్లాడుతూ దారపర్తి గ్రామం నుంచి క్షేత్ర సహాయకులుగా 2006లో విధులు విధానాలు పాటిస్తూ పని చస్తున్నామని 2023 24 ఆర్థిక సంవత్సరంలో ఏకపక్షంలో లేకుండా విధుల్లో ఉంటూ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ పనులు పెడుతూ ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులకు గురై ఉన్నామని తమ సమస్యను ఎమ్మెల్యే కోళ్లదలచుకుమారి దృష్టిలో పెట్టడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే కృషిచేసి గౌరవ పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించి నందుకు ధన్యవాదాలు తెలుపుమన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ రమ్య, ఈసీ రామసత్యం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయవారపు చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీను రాజు, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామసత్యం, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - మెరకముడిదాం : డిఎస్సీ-2025 నియామకాల్లో మండలంలో 36 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి. ధర్మశ్రీ వెల్లడించారు. ఫిజికల్ సైన్స్ 6 పోస్టులు, సోషల్ స్టడీస్ 8 పోస్టులు, గణితం 2, ఇంగ్లీష్ 3, బయాలజీ 4, హిందీ 5, తెలుగు 1, పిడి 3, సెకండరీ గ్రేడ్ టీచర్స్ 4 పోస్టులు చొప్పున మంజూరైనట్లు వారు తెలిపారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులతో పాటు, మండలంలో ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన, బుడా చైర్మన్ తెంటు

విశాలాంధ్ర - బొబ్బిలి : నియోజకవర్గం, బాడంగి మండలం, వాడాడ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వనుము తౌడమ్మ ప్రమాదవ శాత్తు కొన్ని రోజుల క్రితం మరణించగా, పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ నుంచి మంజూరైన 5 లక్షల రూపాయలు చెక్కునుఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు లు కలిసి వారి కుటుంబసభ్యులకు అందజేస్తూ, టీడీపీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని తమ కుటుంబంగా భావించి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మరియు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి కార్యకర్త కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, పీఏసీఎస్ చైర్మన్ లచ్చుపతుల సత్యం, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ తదితరులు పాల్గొన్నారు.

జేడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గోవధ నిషేధం, జంతువుల సంరక్షణ కోసం పని చేస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మురళి కృష్ణ విశేష కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గోసంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవ బంధు". లోగిశ రామక్రిష్ణ అన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ మురళి కృష్ణకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో జాయింట్ డైరెక్టర్ గా చేసిన సేవలకు గాను పూల మాలలు వేసి, శాలువ కప్పి, గో మాత మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోగిశ రామక్రిష్ణ మాట్లాడుతూ బొబ్బిలి డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసినప్పుడు గుమ్మలక్ష్మీపురం, జి.ఎమ్ వలస, కురపాం, గరుగుబిల్లి వంటి ప్రాంతాల్లో జంతు సంక్షేమం పై అవగాహన సదస్సులు, గో సంరక్షణ కోసం మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశారన్నారు. భీమవరం జాయింట్ డైరెక్టర్ గా జిల్లా స్థాయిలో జంతు సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా తణుకు మండలం తేతలి గ్రామంలో యాంత్రిక పశు వధ శాల మూసివేయించడం లో ముఖ్య పాత్ర వహించారన్నారు. అలాంటి జంతు ప్రేమికులు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిగా రావడం మూగ జీవాలకు మంచి రోజులు వచ్చినట్లుగా భావిస్తు తన్నారన్నారు. ఈ జిల్లాలో జరుగుతున్న పశువుల అక్రమ రవాణా, గో మాంసం విక్రయాలు, అక్రమ పశు కబేళాలు, నూతన జంతు సంక్షేమ కమిటీల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కేదారి శెట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు చందక నూకరాజు, భీమపల్లి సంధ్యారాణి, పట్టణ అధ్యక్షులు మద్దిల సోం బాబు, కార్యదర్శి సోము మహేష్, జిల్లా మహిళా అధ్యక్ష కార్యదర్శులు ఘండి కోట. శాంతి, ఎమ్. మాధవి లత, ఎస్ రేణుక, డివిజనల్ జంతు సంక్షేమ కమిటీ సభ్యులు ఉప్పాడ పైడితల్లి, తాలాడ పైడిరాజు, టొంపల శంకర్ రావు, పాట్నూరు నాగరాజు, దుప్పాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలి

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసమూర్తి

విశాలాంధ్ర - విజయనగరం : గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి తెలిపారు. బి.ఎల్.ఏల ఫోటో లను, మొబైల్ నెంబర్లను సంబంధిత ఈ.ఆర్.ఓకు అందజేయాలని అన్నారు. మంగళవారం డి.ఆర్.ఓ ఆయన ఛాంబర్లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల సవరణ ప్రక్రియ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, మార్పులను ceoandhra.nic.in వెబ్సైట్ నందు తనిఖీ చేయవచ్చునని తెలిపారు. అలాగే క్లెయిమ్స్, అభ్యంతరాలను కూడా తనిఖీ చేయవచ్చునని స్పష్టం చేశారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం (6.01.2025 నాటికి) జిల్లాలో 7 నియోజకవర్గాలలో 15,66,438 మంది ఓటర్లు ఉండగా 7913 మంది చేర్పులు, 2924 మంది తొలగింపులు , 4920 మంది మార్పులు చేసిన తర్వాత నేడు 15,71,427 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫారం 6, ఫారం 7, ఫారం 8 ద్వారా ఇప్పుడు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చునని, చేర్పులు, మార్పులకు, తొలగింపులకు అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో బి.జె.పి, బి.ఎస్.పి, ఐ.ఎన్.సి వై.సి.పి పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల పర్యవేక్షకులు భాస్కర రావు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం ఉత్తరాంధ్రకు అభివృద్ధిలో బోడిగుండు కొట్టించింది

- నేడు బాబు హాయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది
- చీపురుపల్లి ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యులు కళా వెంకటరావు

విశాలాంధ్ర - విజయనగరం : గత వైసీపీ హాయాంలో ఉత్తరాంధ్రకు అభివృద్ధి అనేది లేకుండా బోడిగుండు కొట్టారని, రుషికొండకు రూ.450కోట్లుతో గుండు కొట్టించారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆరోపించారు. మంగళ వారం విజయనగరంలోని జెడ్పిగెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ హాయాంలో పూర్తిగా అధ్వాన్నంగా మారిన పరిస్థితిని నేడు విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అభివృద్ధిని చేసి చూపిస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేని దుస్థితి ఆనాడు ఉంటే నేడు తోటపల్లిని పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విశాఖలో 85వేల కోట్లు పెట్టుబడులతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందే ప్రాంతంగా మారుబోతోందన్నారు. ఇప్పటికే అనకాపల్లిలో స్టీల్‌ప్లాంట్‌కు ఏర్పాటు జరుగుతోందన్నారు. 80వేల కోట్లుతో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు జరుగుతోందన్నారు. పెందుర్తి వద్ద 5వేల ఎకరాలను సేకరించడం జరిగిందని, ఇండస్ట్రీయల్ పార్కు రాబోతుందని చెప్పారు. పలాసలో మరో పోర్టును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైల్వే జోన్ సాదించామన్నారు. 10లక్షల కోట్లు పెట్టుబడులతో ప్రాజెక్టులను తెచ్చామన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపు ఫలితమన్నారు. ఆయన దేశంలోనే గొప్ప రాజకీయ వేత్తఅని గతంలో హైదరాబాద్‌ను ఎంతగానో అభివృద్ధి చేశారని, అలాగే ఇప్పుడు విశాఖను అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. అమరావతి వరల్డ్ ఫేమస్‌గా తయారు చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

చట్టాన్ని గౌరవించని జగన్ : ఎవరైనా చట్టాన్ని గౌరవించాలని, కానీ జగన్ మాత్రం చట్టాన్ని ఎట్టి పరిస్థితిలోనూ గౌరవించరని కళా అన్నారు. 43వేల కోట్లు వివాదంపై 12ఏళ్ళగా కోర్టులో నడుస్తున్న కేసు చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం వేస్తుందన్నారు. సిబిఐ ఆద్వర్యంలోని ఈకేసు విషయంలో కోర్టుకు వెళ్ళకుండా తప్పించుకుంటున్నాడని ఆరోపించారు. పక్క రాష్ట్రంలోని సీనియర్ నేతలు కోర్టు పిలిస్తే వెంటనే వెళ్ళి వస్తున్నారని గుర్తు చేసారు. చట్టం అంటే గౌరవం లేని జగన్ కోర్టులను ఏవిదంగా గౌరవిస్తారో అర్థం చేసుకోవచ్చున్నారు.

కన్నుల పండువగా తెప్పోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తెప్పోత్సవం మంగళ వారం సాయంత్రం కన్నుల పండువగా జరిగింది. తన పుట్టినిల్లైన పెద్దచెరువులో పైడి మాంబ హంసరూపంలోని పడవపై మూడుసార్లు విహరించి, భక్తులను ఆశీర్వదించారు. ఈ వేడుకను తిలకించి భక్తులు పుల కరించారు. అంతకు ముందు అమ్మవారి వనం గుడి వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో వేదసభ నిర్వహించారు.తెప్పోత్సవ కార్యక్రమంలో ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులనాయుడు, పైడితల్లి అమ్మవారి ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ బొబ్బిలి

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ మున్సిపాలిటీగా ఎంపికైన బొబ్బిలి పురపాలక సంఘం, సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదగా అవార్డు, అందుకున్న ఫోటోని చిత్రపటం గా చేసి మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్‌కి, మరియు మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మిలకుకి బహుమతిగా ముస్లిం మైనార్టీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు

రియాజ్ ఖాన్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు.

జెఎన్టియు వైస్ ఛాన్సలర్‌కు అభినందనలు తెలిపిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: విజయనగరం జె.ఎన్.టి.యు గురజాడ విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్ గ బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ డాక్టర్ వి.వి సుబ్బారావు కు, సీతం కళాశాల డైరెక్టర్, జెఎన్టియు గురజాడ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు సన్మానించి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగావైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ మన జె.ఎన్. టి. యు-జివి అనుబంధ కళాశాలల అందరి సహాయ సహకారాలతో ఈ విశ్వవిద్యాలయాన్ని మరింత ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జె. ఎన్.టి.యు గురజాడ-విజయనగరం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయసుమ,సీతం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.డి.వి.ఎ. నాయుడు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమానికి రైతులు నుండి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి:పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మెట్టవలస గ్రామ పరిధిలో గల మొక్కజొన్న మరియు వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారి మజ్జ శ్యాంసుందర్ మంగళవారం పరిశీలన చేశారు. ప్రస్తుతం రైతులు మొక్కజొన్న రైతులు పంటను కోసి వాటి నూర్పిడి పనులలో బిజీగా ఉండడం గమనించి వాతావరణ శాఖ సూచనలు ప్రకారం రాబోయే రెండు మూడు రోజులు కూడా అక్కడక్కడ సాధారణ నుంచి భారీ వర్షాలు పడడానికి అవకాశం ఉన్నది కాబట్టి మొక్కజొన్న రైతులు పంట కోసిన వెంటనే వర్షానికి తడవకుండా జాగ్రత్త తీసుకోవాలని, అదే విధంగా తడిసిన కండెలను మొక్క మొలకెత్తకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకున్నచో తడిచిన కండలు పాడైపోకుండా రక్షణ కల్పించొచ్చని రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటపై ప్రస్తుత పరిస్థితిలో గోద తెగులు దోమ వంటి వాటి నుండి రక్షణకు తీసుకోవలసిన చర్యల కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె.రామారావు పాల్గొన్నారు

విజయనగరం జిల్లాలో తూనికలు కొలతలు శాఖ ఆకస్మిక తనఖీలు

విశాలాంధ్ర విజయనగరం ఫోర్ట్: శృంగవరపు కోటలో ఆకస్మిక తనీఖీలు నిర్వహించి వంట నూనె, హర్వేర్, స్వీట్ మాసం దుకాణాలు (చికెన్,మటన్, చేపలు), కిరణా, స్క్రాప్ మొదలగు వ్యాపారా సముదాయలపై తనీఖీలు నిర్వహించి 11 కేసులు నమోదు చేయడం జరిగిందని విజయనగరం ఉప నియంత్రకులు లీగల్ మెట్రాలజి బి.మనోహర్ తెలిపారు. జిల్లాలో వ్యాపార సంస్థలపైఈ వార్షిక సంవత్సరంనకుగు గాను 557 కేసులు నమోదు చేసి 2025-2026 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు, 2025 మాసాంతం వరకు ముద్ర రుసుం క్రింద రూ.3412969/-లు, రాజీ రుసుం క్రింద రూ.2412500/- లు వసూలు చేయడం జరిగిందని తెలిపారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు మరియు మోసాలను పరిరక్షించేందుకు మరియు మోసాలను అరికట్టేందుకు లీగల మెట్రాలజి శాఖ ప్రత్యేక దాడులను తరచుగా నిర్వహించబడుతున్నాయన్నారు. వ్యాపారులు మరియు వినియాగదారుల్లో అవగాహన పెంపొందించేందుకు లీగల్ మెట్రాలజి శాఖ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. అవగాహన సదస్సులు, పాంప్లేట్స్ పంపిణి, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాలో ఎక్కడైనను తూనికలు, కొలతలు సంబందించిన ఏవిధమైన మాసాలను గుర్తించిన యెడల సహాయ నియంత్రకులు పోన్ నెంబరు.9398145360, పరిశీలకులు ఫోన్ నెంబరు 9703353679 విజరునగరం వారికి, పరిశీలకులు 9703353679 బొబ్బిలి వారికి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలి

-రక్షిత తాగు నీరు అందుబాటులో ఉంచాలి



విశాలాంధ్ర-విజయనగరంటౌన్:పాఠశాలల్లో మౌలికవసతులు మెరుగు పర్చాలని కలెక్టర్ రామ సుందర్ రెడ్డి జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు.మంగళవారం రామభద్రపురం మండలం ఆరికతోట జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, బాడంగి మండలంలో కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు.రామభద్రపురం మండలం ఆరికతోట ఉన్నత పాఠశాలలో తరగతి గదులను సందర్శించారు. విద్యార్థులు ఏవిధంగా అభ్యసిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలను వండాలని సూచించారు. విద్యార్థులకు అందించే తాగునీటిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి తాగునీరు సేవించారు. ఆర్ ఓ ప్లాంట్ లేని పాఠశాలలో గ్రామీణ నీటి సరఫరా అధికారులచే ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేయాల్సిన అవసరముందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారీ చేసారు. ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న రాగిజావ పంపిణీ తనిఖీ చేసారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు.బాడంగిలో కస్తూరిబా బాలికల విద్యాలయంను కలెక్టర్ సందర్శించారు. తరగతి గదుల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. వంటశాల, తాగు నీరు సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న బాలికల వసతి సముదాయాన్ని పరిశీలించి సకాలంలో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. గజపతినగరం మండలం ఎస్ బూర్జవలస అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు అందుతున్న సదుపాయాలను తనిఖీ చేశారు. అంగన్వాడిలో వండిన ఆహార పదార్థాలను కలెక్టర్ స్వయంగా రుచి చూసారు. చిన్నారులతో ముచ్చటించి వారికి అందుతున్న సదుపాయాలను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, ఆరికతోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ హరిత పాల్గొన్నారు.

జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి, రైతాంగ ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర-విజయనగరం:జిఎస్టి 2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి, రైతాంగ ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు.మంగళవారం స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం జరిగింది. రియల్ ఎస్టేట్ రంగానికి మరియు వినియోగదారులకు సవరించిన జిఎస్టి 2.0 తో లబ్ధి చేకూర్చే విషయాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు భవన నిర్మాణ ఆధారిత సామగ్రితో కూడిన ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఎగ్జిబిషన్లో అమర్చిన స్టాల్స్ ను శాసన సభ్యురాలు అతిథి గజపతిరాజుతో సహా కమిషనర్ పల్లి నల్లనయ్య, కమర్షియల్ టాక్స్ జాయింట్ డైరెక్టర్ జి. నిర్మలా జ్యోతి, జిల్లా పరిషత్ సీఈవో సత్యనారాయణమూర్తి, క్రెడై ప్రతినిధులు సందర్శించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ 2.0 విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా ఎంతో మందికి ప్రయోజనం చేకూరనుందని అన్నారు. రెండు స్లాబ్ల విధానంతో జీఎస్టీని నూతనంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, క్రెడై ప్రతినిధులు సుభాష్ చంద్రబోస్, సురేంద్ర, రాజశేఖర్, చెరుకూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

-జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ :దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు, ప్రమాదాలు జరగకుండా బాణసంచా నిల్వ ఉంచే గోడౌన్లు, విక్రయించే లైసెన్సు షాపులు, తాత్కాలిక బాణసంచా విక్రయ షాపుల వద్ద వ్యాపారులు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలు చేపట్టే విధంగా తనిఖీలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా విక్రయించేందుకు విక్రయదారులుతప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి తాత్కాలిక అనుమతులు పొందాలన్నారు. తాత్కాలికంగా బాణసంచావిక్రయాలు చేపట్టే వ్యాపారులు తమ తాత్కాలిక షాపులను నివాస ప్రాంతాలకు, ఆసుపత్రులకు దూరంగా ఉండే విధంగాను, పట్టణ, గ్రామ శివార్లలోని బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే షాపులు ఏర్పాటు చేయాలన్నారు. షాపుల మధ్య తప్పనిసరిగా 15మీటర్ల నిర్దిష్ట దూరంఉండాలన్నారు. బాణసంచా అనుమతులు ఉన్న షాపుల నుండి మాత్రమే తాత్కాలిక లైసెన్సులు పొందిన విక్రయదారులుబాణసంచాను కొనుగోళ్ళు చేయాలన్నారు.షాపుల వద్ద ప్రమాదాల నియంత్రణకుఇసుక బస్తాలు, నీటి టబ్బులు, ఫైర్ నియంత్రికలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. షాపుల వద్ద ఎక్కువ మంది వ్యక్తులు గుంపులుగా ఉండి ఒకేసారి కొనుగోలు చేయకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల నియంత్రణకు చేపట్టాల్సిన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న వస్తువులు, దగ్గరలో ఉండకుండాజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు, హెచ్చరికలతో కూడిన బోర్డులను, ఫ్లెక్సీలను తాత్కాలిక షాపుల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మనుష్యులు ప్రయాణించేవాహనాల్లో బాణసంచాను రవాణ చేయకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేమెటీరియల్తో మాత్రమే అనగా ఆస్బెస్టాస్, జి.ఎస్.రేకులతో తాత్కాలిక షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.బాణసంచా విక్రయాలు, నిల్వలు ఉంచే షాపులు, గోడౌన్ల వద్ద వెలుగు ఉండేవిధంగాను, లోపలకు, బయటకు వెళ్ళేందుకు వేర్వేరు ద్వారాలు ఉండే విధంగా చూడాలన్నారు. గోడౌన్లలో సురక్షితమైన వైరింగు, ఫైర్ అలారమ్స్ ఉండే విధంగా షాపు యజమానులు చర్యలు చేపట్టే విధంగా చూడాలని ఆదేశించారు. షాపు యజమానులుబాణసంచా విక్రయించే షాపులు, నిల్వ ఉండే గోడౌన్లు, తాత్కాలిక షాపుల వద్ద ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలని, లైసెన్సులో అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించే విధంగా చూడాలన్నారు. బాణసంచా వ్యాపారుల తాత్కాలిక లైసెన్సుల గడువు ముగిసిన తరువాత మిగిలిన బాణసంచాను నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన గోడౌన్స్‌నే భద్రపర్చుకోవాలని, జనావాసాల్లోను, ఇండ్లలోను భద్రపర్చవద్దన్నారు.నిబంధనలు, భద్రత ప్రమాణాలను అతిక్రమించిన వారిపైన, జనావాసాల్లో బాణసంచాను భద్రపర్చిన వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

విధ్వంసం మీదా ..మాదా..?.. దేశం నేతలకు వైకాపా ప్రశ్న

విశాలాంధ్ర-చీపురుపల్లి: రాష్ట్రంలో విధ్వంసకర పాలన జరుపుతున్నది మీరా.. మేమా.. అంటూ స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూటమి పాలకులను ప్రశ్నించారు . మంగళవారం నాడుచీపురుపల్లి వైస్సార్ పార్టీ కార్యాలయంలో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీవింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడుపత్రికాసమావేశంలో మాట్లాడారు. చీపురుపల్లి శాసనసభ్యులు కళావెంకటరావు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ కోసం మాట్లాడుతూఉత్తరాంధ్ర అభివృద్ధి ని అడ్డుకుంటున్నారు అని విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీ లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా విజయనగరం లో ను నర్సీపట్నం లోను, పాడేరు లోను, పార్వతీపురం లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లు మంజూరు చేస్తే పేదలకు,మధ్యతరగతి వారికి డాక్టర్ విద్య అందిద్దాము అనుకుంటే అది ఉత్తరాంధ్ర విధ్వంసమా అని వారు ప్రశ్నించారు. నేడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేస్తే అది అభివృద్ధి అని మీరు మాట్లాడుతూ ప్రజలను తప్పుతో పట్టిస్తున్నారు. ఉత్తరాంధ్ర విద్యార్థులు కూటమి ప్రభుత్వ కుటిన రాజకీయాలను గమనిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన మీ అభివృద్ధి. చీపురుపల్లి నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన మా నాయకుడు బొత్స సత్యనారాయణ అభివృద్ధి పనులు ప్రజలు మా నాయకులు మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర కొరకు చేసిన అభివృద్ధి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఈ ప్రాంతానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటన్నది ప్రజలు గమనిస్తున్నారన్నారు. కళావెంకటరావు మా నాయకులు బొత్స సత్యనారాయణ గని విమర్శించే ముందు, మీరు 1983 నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసారు, ప్రస్తుతం కూడా ఎమ్మెల్యేగాఉన్న మీరు ఏం వరగపెట్టారన్నారు. మీరు తెచ్చాం అని చెప్తున్న భోగపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్, కి సంబందించిన అన్ని అనుమతులు , కోర్ట్ కేసులు, క్లియరెన్స్ లు అన్ని కూడా బొత్స సత్యనారాయణ మంత్రిగా వున్నప్పుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారు,ఆధ్వర్యంలో అనుమతులు తేవడం జరిగిందన్నారు. పనులుకూడా చాలా వరకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జరగడం వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు.,సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన తోటపల్లి కాలువ వై యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా బొత్స సత్యనారాయణ మంత్రి గా ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకువచ్చి రైతులకు అందించిన ఘనత బొత్స సత్యనారాయణ గారికే దక్కుతుంది అన్నారు. జంజావతి రబ్బర్ డ్యామ్ తారకరామతీర్థసాగర్ , బొత్స హయాంలో జరిగినవే అని వివరించారు. విజయనగరం లో కనీసం అశోక్ గజపతి రాజు ఎన్నోసార్లు మంత్రి గా పనిచేసిన గవర్నమెంట్ కాలేజీ తేలేకపోయారు అన్నారు. బొత్స సత్యనారాయణ మంత్రిగా జిల్లాకు మెడికల్ కాలేజీ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ, చీపురుపల్లి వెటర్నరీ కాలేజీ, ప్రభుత్వ పాలిటెక్నికల్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, గుర్ల, మెరకముడిదాం మండలాలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లు, తీసుకువచ్చి గ్రామీణ పేద, మధ్య తరగతి పిల్లకు విద్య అందించిన విధంగా కృషి జరిపారన్నారు ..,చీపురుపల్లి నియోజకవర్గం కి ఇందిరమ్మ సుజల ధార పథకం ద్వారా ప్రతి గ్రామానికి వాటర్ ట్యాంక్ లు కట్టించి సంకిలి నుంచి మంచి నీరు తెచ్చి కుళాయిలు ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించిన ఘనత బొత్స గారికే దక్కుతుంది అన్నారు.చీపురుపల్లి పట్టణంలో టీటీడీ కల్యాణమండపం, మీరు కూర్చుని రివ్యూ మీటింగ్ లు పెట్టుకునే మండలపరిషత్ ఆఫీస్ బిల్డింగ్, స్కూల్ బిల్డింగ్స్ కట్టించిన ఘనత బొత్స కే దక్కుతుందన్నారు. బొత్స సత్యనారాయణ చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ పోతే పేజీలు చాలా వన్నారు. 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఏం అభివృద్ధి సాధించారని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే చీపురుపల్లి ఆర్ఇసిఎస్ ను పునరుద్ధరణ జరుపుతామని ప్రజల సాక్షిగా ఎన్నికల సమయంలో హామీల ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు స్థానిక శాసనసభ్యులు కూడా హామీను విస్మరించి ప్రజలకు కట్టుకథలు చెబుతున్నారని వారు విమర్శించారు. వైకాపా పాలనలో చీపురుపల్లి ఏరియా ఆసుపత్రికి అభివృద్ధి నిధులు మంజూరు అయినప్పటికీ కనీసం పనులు చేపట్టే పరిస్థితి కూడా లేదన్నారు. కూటమిపాలనలో మీరు చేసే అభివృద్ధి చీపురుపల్లి ,రాజాం రేగిడి రహదారులను పరిశీలిస్తే మీ అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుస్తుంది అన్నారు,ఈ కార్యక్రమం లో జిల్లా వైస్సార్ పార్టీ జెనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,పేరిపి సర్పంచ్ కోరాడ పృథ్వి రాజ్,సీనియర్ నాయకులు కర్రోతురమణ,స్కూల్ చైర్మన్ గవిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల సాధనకు కృషి చేయండి



విశాలాంధ్ర -విజయనగరం: జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకోసం కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. దీనికోసం ప్రభుత్వ శాఖలన్నీ తమ పనితీరును గణనీయంగా మెరుగు పర్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు తాము ఏయే రంగాల్లో అవార్డులను సాధించే అవకాశం ఉందో గుర్తించి, ఆ దిశగా ప్రణాళికలను రూపొందించి, గడువులోగా లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ శాఖల సామర్థ్య సూచికలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల అమలుపై దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలతో కలెక్టరేట్‌లో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. శాఖలవారీగా వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఆయా శాఖల పనితీరు, లక్ష్యాల సాధనను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామర్థ్య సూచికలకు సంబంధించి జిల్లా స్థాయిలో 146 ఇండికేటర్లు ఉంటాయని, వాటన్నిటినీ ఆయా శాఖలు సకాలంలో, ఖచ్చితమైన వివరాలతో నింపాలని ఆదేశించారు. అంశాల వారీగా కూడా లక్ష్యాలు ఉంటాయని, వాటిని చేరుకోవడం ద్వారా మంచి ర్యాంకును సాధించవచ్చునని సూచించారు. నెలవారీ, త్రైమాసిక, అర్థ సంవత్సర, వార్షిక లక్ష్యాలను సాధించడమే కాకుండా, వాటిని సకాలంలో ఆన్‌లైన్లో నమోదు చేయాలని చెప్పారు. కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, మత్స్య, వివిధ సంక్షేమ శాఖలు, పర్యాటకం, సాగు,త్రాగునీరు, పారిశుధ్యం, వైద్యారోగ్యం తదితర శాఖలపై శాఖల వారీగా సమీక్షించారు. జిల్లాలో ఉద్యాన సాగును 50 శాతానికి పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పాంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రయివేటు రంగంలో పర్యాటక ప్రాజెక్టులకు అనుమతినిచ్చి, వాటిని ఏర్పాటు చేయించాలని సూచించారు. భూగర్భ జలాలను పెంచేందుకు చెక్‌డ్యాములు, ఫారం పాండ్స్, చెరువుల మరమ్మతులు తదితర కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ పథకం క్రింద గరిష్ట స్థాయిలో చెరువులను మరమ్మతు, అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలకు సురక్షిత త్రాగునీటిని అందించాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లో పన్నుల వసూలు లక్ష్యాలమేరకు సాధించాలని చెప్పారు. జిల్లా లక్ష్యానికి అనుగుణంగా 17.11 శాతం వృద్ధి రేటు సాధించడానికి కృషి చేయాలన్నారు. దీనికోసం అందరమూ కలిసికట్టుగా పనిచేసి, జిల్లాలో మార్పు తెచ్చేందుకు కృషి చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మెంటాడ మండలంలో సెంట్రల్ హెల్త్ టీమ్ పర్యటన

విశాలాంధ్ర -మెంటాడ:మంగళవారం ఉదయం మెంటాడ మండలంలో కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ టీమ్ పర్యటన నిర్వహించింది. ఈ సందర్భంగా ఏ.డి డిల్లీ పీహెచ్ఎస్ అధికారి డాక్టర్ వరుణ్ గైక్ నేతృత్వంలో బృందం పిట్టాడ లో సెంటర్ మరియు మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. పిట్టాడ వెల్ యస్ సెంటర్ లో ఎంతమంది గర్భిణీ స్త్రీల ఉన్నారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, మందుల నిల్వ గది, డెలివరీ రూమ్, రక్తపరీక్షలు నిర్వహించే విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు ఆరోగ్య పథకాల అమలు పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ గైక్ మాట్లాడుతూ, ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించే దిశగా ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ లెప్రసీ మరియు టీబీ నివారణ అధికారి కె. రాణి, జిల్లా మలేరియా అధికారి వై.మనీ, సీనియర్ ఎంటమాలజిస్ట్ వరప్రసాద్ రెడ్డి, మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.కల్పన సి.హెచ్.ఓ సత్యనారాయణ హెచ్ .వి జ్యోతి ఏ.యన్.యమ్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : స్థానిక రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కళాశాలలో ఈ నెల 16 అనగా గురువారం నాడు ప్రముఖ ఎం ఎన్ సి దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్ వీరేంద్రకుమార్ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ డ్రైవ్ లో పాల్గొనటానికి 2025 లో పాస్ అయిన బి. ఎస్సీ కెమిస్ట్రీ, బి. ఫార్మసి, బి. టెక్ కెమికల్ / మెకానికల్ / ఈసీఈ / ఏఈ మరియు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు అర్హులని, అలాగే అర్హత గల అభ్యర్థులు వారి యొక్క బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్, జీరాక్స్ లతో ఉదయం 10గంటలకు కళాశాల ప్రాంగణానికి హాజరు కావలసిందిగా తెలిపారు. బొబ్బిలి పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్నికి వినియోగించుకోవాలని, మిగతా విషయాలకు కళాశాల ట్రైనింగ్ మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎన్ శరత్ కుమార్ 8186092999 ను సంప్రదించవలసినదిగా తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం అమలుకు చర్యలు చేపట్టాలి

- రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర -బొబ్బిలి : రెవెన్యూ డివిజనల పరిధిలో గల సంబంధిత శాఖ అధికారులు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధ చట్టమును అమలు చేయాలని నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పాల్పడితే అటువంటి కేంద్రాల వైద్యుల పైన చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ డివిజనల్ అధికారి జేవివి రామ్మోహన్ రావు హెచ్చరించారు. బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పిసి, పి ఎన్ డి టి చట్టం అమలు పై డివిజనల్ స్థాయి వైద్యాధికారులతో బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. చట్టం అమలుపై తీసుకుంటున్న చర్యలు ప్రస్తుతం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రస్తుత సంఘంలో నెలకొని ఉన్న పురుష సంతాన ప్రాధాన్యత, ఆడపిల్లల పట్ల వివక్షత, మూఢనమ్మకాలు వంటి వివిధ సామాజిక కారణాల దృష్ట్యా కడుపులో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలిస్తే చాలు గర్భస్రావాలు చేయించుకోవడం విపరీతంగా పెరిగిపోయిందిని. అందుకే ప్రభుత్వం 0-6 సంవత్సరాలు బాలికల లింగ నిష్పత్తిని పెంచడానికి. లింగ నిర్ధారిత పరీక్షల నిరోధ చట్టం 1994 కఠినంగా అమలు చేయడం ద్వారా లింగ నిర్ధారిత ఆడ శిశువుల భ్రూణ హత్యలు నిరోధించుటకు ఈ చట్టం ప్రాధాన్యతను ఇస్తుందని అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 12 వ తేది నుండి 18 వ తేది వరకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ అధికారి బొబ్బిలి, డా. సంతోషి కుమారి, డా. సంధ్య -చిన్నపిల్లల వైద్య నిపుణులు బి.వి. స్వామి , రామకుమారి , సుబ్బా లక్ష్మి సుపెర్విస్ సువర్విజర్ ఐసిడిఎస్ వి. చిన్నతల్లి డెమో, ఎం. చాముండేశ్వరి హెల్త్ ఎడ్యుకేటర్ పవన్ ఆశిష్ మానిటరింగ్ కన్సల్టెంట్ డెమో సెక్షన్ నుండి పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపండి

విశాలాంధ్ర-చీపురుపల్లి: రైతు సమస్యల పరిష్కారం పట్ల జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావు జిల్లా కలెక్టర్ కోరారు. అన్నదాతలు ఆనందం రాష్ట్రానికి సౌభాగ్యం., వారి ఆశయాలు నెరవేరడానికి అధికారుల పాత్ర ఎంతైనా ఉందని చీపురుపల్లి శాసన సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకట రావు అభిప్రాయం వ్యక్తపరిచారు. జిల్లా కలెక్టర్ ఇందుకు బాధ్యత వహించాలని కోరారు.. విజయనగరం జిల్లాకు కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు మంగళవారం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు కలెక్టర్ ను కలిసారు.. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం సమస్యల పట్ల కొంతసేపు ఇరువురు ముచ్చటించు కున్నారు. విజయనగరం జిల్లా లో 80 శాతం మంది రైతులేనని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలను తీర్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని కిమిడి కలెక్టర్ దృష్టికి తెచ్చారు..సాగునీటిని అందించేందుకు ప్రాజెక్టులు పూర్తి చేయించడంతో పాటు పూర్తియన ప్రాజెక్ట్ లనుంచి ఎగువ ప్రాంతాలకు సాగునీటిని అందించే ప్రయత్నాలు జరుగురున్నాయని కిమిడి తెలిపారు.. విజయనగరం జిల్లా లో తోటపల్లి, మడ్డువలస ప్రాజెక్ట్ లనుంచి మరింత భూములకు సాగునీటిని అందించేందుకు సహకరించాలని కలెక్టర్ ను కిమిడి ఈ సందర్భంగా కోరారు.ఇటీవల ఎరువుల సమస్య ఎదురైందని దీనివల్ల రైతులు ఆందోళన చెందారని అన్నారు.నిజానికి రైతులకు సరిపడే ఎరువులు ఉన్నప్పటికీ కొంతమంది డిమాండును సృష్టించారని కిమిడి కళా వెంకట్రావు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు..సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ కిమిడికి హామీ ఇచ్చినట్లు కళ తెలిపారు.ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర - బొండపల్లి:రాష్ట్ర అభివృద్దే కూటమి ప్రభుత్వం మరియు చంద్రబాబు గారి లక్ష్యమని షెర్ఫ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా డిబేట్లో పాల్గొన్న సందర్భంగా తొలి గూగుల్ హబ్ ఏ.ఐ సంస్థ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి మేరకు విశాఖలో ఏర్పాటు oooooంచేయడానికి అంగీకారం తెలిపారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇది శు భపరినామం అని అన్నారు.జగన్ హయం లో రాష్టం ను సర్వనాశనం చేశారని దుయ్యాబట్టారు.రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మూడు ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. హైదరాబాదులో ఐటీ ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని, ఐటీ కి మారుపేరు చంద్రబాబు అని అన్నారు. గత ప్రభుత్వం ఆయనను జైల్లో బంధించినప్పుడు ఆంధ్ర,తెలంగాణలో అనేక నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేసింది ఐటి ఉద్యోగులు అని గుర్తు చేశారు.ఐటీతోనే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రాష్ట్రం పారిశ్రామిక రంగం గా అభివృద్ధి చెందాలంటే 20 నుండి 30 సంవత్సరాలు ఫోటోలు ప్రభుత్వం అధికారంలో ఉండాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సెంట్రల్ హెల్త్ టీం తనిఖీ

విశాలాంధ్ర - గంట్యాడ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సెంట్రల్ హెల్త్ టీం ప్రతినిధి డాక్టర్ వరుణ్ విజయ్ గైకి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు పలు విషయాలపై ఆరా తీశారు టీబీ మలేరియా రికార్డులు క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వైద్య సిబ్బందితో పలు విషయాలపై సమీక్షించారు కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అండ్ ఎయిడ్స్ అధికారిణి రాణి,జిల్లా మలేరియా అధికారిణి మణి, గంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అమలు కాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకే చెందింది

- మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ
- కూటమి మాటలు నమ్మి ఎందుకు ఓట్లు వేశామని బాధపడుతున్న ప్రజలు
- మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజలకు అమలు కాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకే చెందిందని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని, కూటమి మాటలు నమ్మి ఎందుకు ఓట్లు వేశామని ప్రజలంతా బాధపడుతున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్, వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, వైయస్సార్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో భాగంగా అక్టోబర్ 10 నుంచి నవంబరు 24 వరకు జరిగే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు కాని హామీలను ప్రజలకు ఇచ్చి నట్టేట ముంచారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్య ప్రతి పేదవాడికి అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో ఐదు కళాశాలలను పూర్తి చేయడం జరిగిందన్నారు. గాని ప్రస్తుత ముఖ్యమంత్రి విద్య, వైద్యం పేదవాడికి అందకూడదనే ఉద్దేశంతో మెడికల్ కళాశాలన్నిటిని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడడం చాలా అన్యాయం అన్నారు. ఇటీవల నర్సీపట్నం మెడికల్ కళాశాల చూడడానికి విచ్చేసిన జగన్మోహన్ రెడ్డికి విశేష ప్రజా ఆదరణ వచ్చిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశంపై కోటి సంతకాలు రాష్ట్రవ్యాప్తంగా చేసి గవర్నర్ కు పంపడం జరుగుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గంలో ప్రతి ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం వీటికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సీపీ మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి, నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగర ప్రెసిడెంట్ ఆశపు వేణు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.ఎస్ రాజేష్, వైసిపి మండల అధ్యక్షులు ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, మండల ప్రెసిడెంట్ కెల్ల త్రినాధ్, వైసిపి జిల్లా మహిళ ప్రెసిడెంట్ గదుల సత్యలత, టౌన్ మహిళ ప్రెసిడెంట్ పిన్నింటి కళావతి, నగర వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై బొత్స సత్యనారాయణ ఆగ్రహం

విశాలాంధ్ర - గరివిడి : గరివిడి వైఎస్సార్సీపీ మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఘనంగా వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అధ్యక్షత వహించగా, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బెల్లన చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశాన్ని మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వరరావు సమన్వయపరిచారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రజా వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజా నిధులతో నిర్మించిన మెడికల్ కాలేజీలు ప్రజలకే చెందాలి. వాటిని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి విరుద్ధం. ఇది పేదవారి హక్కులపై ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు., ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను చదవలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా వైద్యం అంటే ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశం. వైద్యరంగాన్ని వ్యాపారంగా మార్చితే పేదవాడి ప్రాణం విలువ లేని స్థితి వస్తుంది అని పేర్కొన్న శ్రీనివాసరావు, ఈ నెల 28వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే ప్రజా ర్యాలీలలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.తదనంతరం శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవినీతి, దోపిడీ పాలన కొనసాగిస్తోందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనబెట్టి, పెద్దల వ్యాపార ప్రయోజనాల కోసం పాలన చేస్తోంది. దోచుకోవడం, దాచుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమైపోయింది అని ఆయన విమర్శించారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అనేది పేదవాడి ఆరోగ్య హక్కును దోచుకోవడమే. పేద విద్యార్థులు వైద్య విద్యను చదవలేని పరిస్థితి వస్తుంది. వైద్యం సంపన్నులకే పరిమితం అవుతుంది. ఇది రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు ముప్పు అని బొత్స ఆవేదన వ్యక్తం చేశారు.కార్యకర్తలకు పిలుపునిస్తూ ప్రతి గ్రామంలో ప్రజల్లో అవగాహన కల్పించండి. ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్‌కి అందజేయాలి. ఈ పోరాటం ప్రతి కుటుంబానికి సంబంధించినది. వైద్యం ప్రజల హక్కు, దానిని కాపాడటానికి వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగిస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు బెల్లన చంద్రశేఖర్ మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేశారు. జగనన్న కాలంలో పేదవాడు చదువుకున్నాడు, ఆరోగ్యంగా ఉన్నాడు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం పేదవాడిని తిరిగి అంధకారంలోకి నెట్టేస్తోంది. దీనికి వ్యతిరేకంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి చైతన్యం కల్పించాలి అని అన్నారు.ఈ సమావేశంలో నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్సార్సీపీ నాయకులు, మహిళా విభాగ సభ్యులు, యువజన విభాగ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఐటీ విప్లవాన్ని సృష్టించిన మంత్రి నారా లోకేష్

విశాలాంధ్ర - చీపురుపల్లి : గూగుల్ డేటా సెంటర్‌ని విశాఖక తీసుకువచ్చి భారతదేశ ఏఐ విప్లవాన్ని సృష్టించిన మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం చీపురుపల్లిలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువనేత, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేయనున్న 15 బిలియన్ల (దాదాపు ?1,33,000 కోట్లు) డేటా సెంటర్ ప్రాజెక్ట్ భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా నిలిచింది అన్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా 1.88 లక్షల ఉద్యోగాలు సృష్టించ బడతాయని ఇది ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఒక సూపర్ పవర్ వంటిదని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, మంత్రి నారా లోకేష్ దూరదృష్టితో గత 13 నెలల అవిశ్రాంత కృషి. సాహసోపేత నాయకత్వమే విశాఖను భారతదేశ క్లౌడ్ హబ్‌గా మారుస్తోంది అని అన్నారు. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అంకితభావానికి, శ్రమకు దక్కిన ఫలితమని కిమిడి కొనియాడారు. ఈ గూగుల్ ఇన్వెస్ట్మెంట్ కోసం సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ప్రయాణం సెప్టెంబర్ 2024లో ప్రారంభమైందని. ఆ సమయంలో వారు శాన్ ఫ్రాన్సిస్కోలోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారని, సీఈఓ థామస్ కురియన్ మరియు బృందానికి ఏపీలో పెట్టుబడుల అవకాశలు వాటి లాభాల గురించి బలంగా ప్రెజెంటేషన్ ఇచ్చారన్నారు. అంతేకాక, వారికి వ్యక్తిగతంగా విశాఖ సైట్‌ను చూపించి, ఆంధ్రప్రదేశ్ క్లౌడ్ విజన్‌ను బలంగాగా ప్రదర్శించారన్నారు. గత 13 నెలల్లో, 10కి పైగా ఢిల్లీ ట్రిప్పులు, డేటా పాలసీ మార్పులు, ట్యాక్స్ స్పష్టత, కొత్త ఇన్సెంటివ్‌లు, డెడికేటెడ్ పవర్ గ్రిడ్‌లు ప్రతి కఠిన నిర్ణయం విశాఖను భారత డిజిటల్ గేట్‌వేగా మార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఇటువంటి గొప్ప చరిత్ర సృష్టించినందుకు, ఈ విజయాన్ని సాకారం చేసినందుకు కిమిడి రామ్ మల్లిక నాయుడు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

క్రీడలు పిల్లల్లో శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

విశాలాంధ్ర - గంట్యాడ : అంతర్జాతీయ కిశోర బాలిక దినోత్సవం సందర్భంగా గంట్యాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న బోనంగి హైస్కూల్లో కిశోర బాలికలకు మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించడమైనది. ప్రధాన ఉపాధ్యాయులు జి అప్పలరాజు మాట్లాడుతూ ఆటలు పిల్లలకు మంచి శారీరక వ్యాయామం, మరియు మానసికల్లాసాన్ని పెంపొంది స్తాయని అందువలన ప్రతిరోజు పిల్లకు చదువుతో పాటు ఆటలకు సమయం కేటాయిసున్నామని తెలిపారు. అందు వలన అన్ని రంగాలలో వారు నైపుణ్యత మరియు మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు ఆటల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎన్.తనుశ్రీ. పి.హేమ లక్ష్మి, కే.షర్మిల ముగ్గురు విద్యార్థినులకు ప్రధాన ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గరివిడి : గరివిడి మండలం కొండపాలెం, పాత గరివిడిలో దొంగతనాలు, గంజాయి వ్యసనాలపై అవగాహన సన్నివేశం నిర్వ హించారు. గరివిడి ఎస్.ఐ బి. లోకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వలిరెడ్డి లక్ష్మణ రావు, బమ్మిడి కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి.లోకేశ్వరరావు మాట్లాడుతూ, ఇటీవల గ్రామాల్లో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటకు వెళ్ళప్పుడు తాళం వేసి, తాళం చెవి తమతో పాటు తీసుకెళ్లాలని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా గంజాయి విక్రయం జరుగుతున్నట్లు తెలిసినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - సబ్బవరం : రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఆర్ఐ డి. వీరయ్య స్పష్టం చేశారు. మండలంలోని గొల్లలపాలెం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 249 ప్రభుత్వ గడ్డవాగు పోరంబోకు లో 69 సెంట్లు గెడ్డ వాగు ఉంది. ఈ గెడ్డ వాగులో ఆ గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా దురాక్రమం చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు దీంతో రెవెన్యూ అధికారులు ఈ నెల 10న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని సంఘటన స్థలానికి వెళ్ళగా రెవిన్యూ సిబ్బందిని భూకబ్జాదారులు అడ్డుకున్నారు. అయితే రెవెన్యూ సిబ్బంది మంగళవారం మళ్లీ ఆ సంఘటన స్థలానికి వెళ్లి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయితే బోర్డులు ఏర్పాటు చేసిన గంట వ్యవధిలోనే భూకబ్జాదారులు హెచ్చరిక బోర్డులను మాయం చేశారు. దీనిపై స్థానిక వీరయ్య స్పందిస్తూ తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని స్పష్టం చేశారు.

కాజ్ వే స్థానంలో బ్రిడ్జి మంజూరుకు నివేదికివ్వండి

విశాలాంధ్ర - విజయనగరం : వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తూ ప్రజల రాకపోకలకు అడ్డంకిగా మారి ప్రమాదాలకు గురిచేస్తున్న కాజ్ వే స్థానంలో బ్రిడ్జి శాంక్షన్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యవసర నివేదిక పంపాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ యస్ రామసుందర్ రెడ్డిని ఆదేశించారు. విజయనగరం నుంచి కరకవలస, చంద్రంపేట మీదుగా బొడ్డవర వెళ్లే మార్గంలో చంద్రంపేట గడ్డ వద్ద ఉన్న కాజ్‌వే పై వర్షాకాలంలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదాలకు కారణమవుతుందని, ఆ కాజ్ వే స్థానంలో తక్షణం బ్రిడ్జి నిర్మాణం కోసం తక్షణం శాంక్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరును కోరారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టరుతో ఫోన్లో మాట్లాడి ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు అత్యవసరంగా చేపట్టేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరుకు వ్రాసిన లేఖను మంత్రి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు జిల్లా కలెక్టరు కు అందజేశారు. జిల్లా కలెక్టరును రాష్ట్ర ప్రభుత్వానికి అత్యవసర నివేదిక పంపించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. అప్పటికే ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, గంట్యాడ మండల ప్రజల తోపాటు ఆమార్గంలో ప్రయాణించే వారి అవసరార్థం ఈ పనిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్ జిల్లా కలెక్టరును కోరారు.

గెడ్డ వాగులో కొట్టుకుపోయి గల్లంతైన వ్యాపారి

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలం చంద్రంపేట వసంత గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ బ్రిడ్జిపై ప్రవహిస్తున్న గెడ్డ నీటి ఉధృతికి చిన్న వసంత గ్రామానికి చెందిన సోమరాజు అనే వ్యాపారి గె డ్డలో కొట్టుకుపోయి గల్లంతైన విషయం మంగళవారం వెలుగు చూసింది. సోమవారం రాత్రి 10:30 గంటల సమయంలో వ్యాపారి సోమరాజు ద్విచక్ర వాహనంపై సరుకులు తీసుకొని స్వగ్రామమైన చిన్న వసంతకు వెళుతుండగా చందంపేట గ్రామం దాటిన తర్వాత ఉన్న బ్రిడ్జిపై వెళుతున్న క్రమంలో బ్రిడ్జిపై ప్రవహిస్తున్న నీటి ఉధృతికి గెడ్డలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు. రాత్రి అయినా ఇంటికి చేరకపోవడంతో అతని కుటుంబీకులు ఆందోళనకు గురై మంగళవారం గంట్యాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ మేరకు పోలీసులు స్థానికుల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టారు అగ్నిమాపకేంద్రం సిబ్బందిని కూడా రప్పించారు. తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి ఎంపీడీవో రమణమూర్తి సంఘటన స్థలాన్ని సందర్శించారు. మంగళవారం మధ్యాహ్నం వచ్చిన ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సాయంత్రం వరకు గాలించిన వ్యాపారి ఆచూకీ తెలియ రాలేదు. దీనితో మళ్లీ బుధవారం ఉదయం గాలించనున్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం, బాడంగి పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పర్చాలని కలెక్టర్ రామ సుందర్ రెడ్డి జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. మంగళవారం రామభద్రపురం మండలం ఆరికతోట జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, బాడంగి మండలంలో కస్తూరిబా బాలిక విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. రామభద్రపురం మండలం ఆరికతోట ఉన్నత పాఠశాలలో తరగతి గదులను సందర్శించారు. విద్యార్థులు ఏవిధంగా అభ్యసిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలను వండాలని సూచించారు. విద్యార్థులకు అందించే తాగునీటిని కలెక్టర్ స్వయంగా పరిశీలించి తాగునీరు సేవించారు. ఆర్ ఓ ప్లాంట్ లేని పాఠశాలలో గ్రామీణ నీటి సరఫరా అధికారులచే ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేయాల్సిన అవసరముందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారీ చేసారు. ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అందిస్తున్న రాగిజావ పంపిణీ తనిఖీ చేసారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. బాడంగిలో కస్తూరిబా బాలికల విద్యాలయంను కలెక్టర్ సందర్శించారు. తరగతి గదుల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. వంటశాల, తాగు నీరు సదుపాయాలను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న బాలికల వసతి సముదాయాన్ని పరిశీలించి సకాలంలో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. గజపతినగరం మండలం ఎస్ బూర్జవలస అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు అందుతున్న సదుపాయాలను తనిఖీ చేశారు. అంగన్వాడిలో వండిన ఆహార పదార్ధాలను కలెక్టర్ స్వయంగా రుచి చూసారు. చిన్నారులతో ముచ్చటించి వారికి అందుతున్న సదుపాయాలను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, ఆరికతోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, కస్తూరిబా బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ హరిత పాల్గొన్నరు.

విశాఖలో గూగుల్ సంస్థ స్థాపనపై విజయనగరంలో సంబరాలు

ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థను విశాఖపట్నంలో స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు గూగుల్ సంస్థ మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదిరిన నేపథ్యంలో విజయనగరంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ శుభ సందర్భంగా విజయనగరం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అయస్కాంతంలా అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షిస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతున్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నారు," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి కోదండరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

మానవులు సమానత్వం కలిగి ఉండాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆడ మగ సమానత్వం ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ జీవన రాణి అన్నారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కేజీబీవీ పాఠశాల 190 మంది బాలికలకు ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత, భవిష్యత్ ప్రణాళికను గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ జీవనరాణి మాట్లాడుతూ ఆడ మగ సమానత్వంగా ఉండాలన్నారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్లలు ఎన్నో ఉన్నత విజయాలు సాధిస్తున్నారని విషయాన్ని తెలుసుకోవాలన్నారు. సమాజంలో ఎక్కడ ఆడపిల్లలను చిన్న చూపు చూడరాదన్నారు అనంతరం విద్య, ఐ.సి.డి.ఎస్, ఆరోగ్య శాఖ సమన్వయంతో పబ్లిక్ లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీకా నియంత్రణ అధికారి డా.ఆర్. అచ్చుతకుమారి, పి.ఓ.యస్. సి. డి వి. వి. బి సుబ్రమణ్యం, డెమో వి. చిన్నతల్లి , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యం. చాముండేశ్వరి, మోనిటరింగ్ కన్సల్టెంట్ ఏ పవన్ ఆశిష్ కుమార్, ఆశాకార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు విద్యాశాఖ, ఐ.సి.డి.ఎస్ ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణకు గంబుషియా చేపలు పెంపకం

విశాలాంధ్ర - చోడవరం : దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా దోమల గుడ్లను, డింభకాలను, దోమ పిల్లలను తినడానికి ప్రభుత్వం గంబుషియా చేప పిల్లలను పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దానిలో భాగంగా చోడవరం మండలంలో గల వివిధ గ్రామాల్లో నీరు నిలవ ఉండే చెరువు లు, బావులు వంటి వాటిల్లో గంబుషియా చేప పిల్లలను వదులుతున్నారు. చోడవరం కోపరేటివ్ కాలనీలో గల నిల్వవున్న నీటిలో, చెరువుల్లోను చేప పిల్ల లను మంగళ వారం వదిలిపెట్టారు. ఇవి దోమల గుడ్లను, దోమ వాటి పిల్లల్ని ఆహారంగా తీసుకుంటాయి. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్ట వచ్చని ఆరోగ్య కార్యకర్త లు తెలిపారు. అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పీ.హెచ్.సి. సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ త్రిమూర్తులు, ఏ.ఎన్.ఎం దేవి, ఆశా కార్యకర్తలు ద్వారపు రెడ్డి అరుణ, సాయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు తక్షణమే చెల్లించి గోవాడ షుగర్స్‌ను గాడిలో నడపాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్



విశాలాంధ్ర - చోడవరం : రాష్ట్రంలోని సహకార రంగంలో గోవాడ చక్కెర కర్మాగారాన్ని అగ్రగామిగా నిలిపిన చెరకు రైతు బతుకు.... నేడు అధికారులు, పాలకుల దుశ్చర్యలతో చేదెక్కిందని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోవాడ సుగర్స్ ఎం.డి డి. వెంకటేశ్వరరావు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గతేడాది చెరకు సరఫరా చేసిన సభ్య రైతులకు సుమారు రూ. 28 కోట్ల, నాలుగు లక్షల 20,000 లు, కార్మికులకు ఏడు కోట్లు రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలియజేశారు. ఫ్యాక్టరీలో మొత్తం 660 మంది కార్మికుల పనిచేస్తుండగా వారిలో 67 మంది పర్మినెంట్ కార్మికులుండగా, 30 మంది సెక్యూరిటీ, మిగిలిన వారు ఓచర్, దినసరి కార్మికులని తెలిపారు. చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో గోవాడ సుగర్స్ పరిధిలో 22 కాటాల్లో 24,500 మంది రైతులు సభ్యులుగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ ఏడాది చెరకు గానుగాట ఊసెత్తని ఎండి ఉన్నతాధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని చెబుతున్నారు. బకాయిలు చెల్లించని కూటమి ప్రభుత్వ పాలకులు చెరకు సాగు వద్దు, మొక్కజొన్న ముద్దు అంటూ చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు చేస్తున్న ప్రచారంతో .... చెరుకు రైతు బతుకు మరింత భారమయ్యిందని రైతు కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. కార్మికులు, కర్షకులకు బకాయిలు చెల్లించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెర ఎత్తారంటూ ఏపీ రైతు సంఘం ఆరోపిస్తోంది. ఈ ఈ ఏడాది ఫ్యాక్టరీలో క్రషింగ్ ... జరుపుతున్నది, లేనిది తెలియపరచాలని, బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. బకాయిలు చెల్లించకుండా ఫ్యాక్టరీని నిర్వీర్యం చేయాలనే దురాలోచనతో, ... మొసలి కన్నీరుతో చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు, ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మిక, కర్షకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. అనకాపల్లి ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, బండారు లు గత సీజన్లో షుగర్ ఫ్యాక్టరీకు పూర్వవైభవం తీసుకువచ్చి లాభాల బాటలో తీసుకొస్తామని, హామీలు ఇచ్చి, నేటికీ వాటిని నెరవేర్చకుండా జాప్యం చేస్తూ, గోవాడ సుగర్స్ను మరింత అధోగతి పాలు చేస్తున్నారని అన్నారు. బకాయలు చెల్లించకుంటే ఫ్యాక్టరీ యాజమాన్యం పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రెండు నియోజక వర్గాల్లో సుమారు లక్షకు పైగా కార్మిక, కర్షక కుటుంబాలు... గోవాడ సుగర్స్ పై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. ఎన్నికల ముందు అధికార పార్టీ కూటమి నేతలు లక్షలాది కార్మిక కర్షక కుటుంబాలకు ఉపాధి హామీలు ఇచ్చి, వాటిని నెరవేర్చకుండా తూతూ మంత్రంగా కబుర్లు చెబుతూ కాలం వెళ్ళదీస్తున్నారని ఆరోపించారు. గోవాడ సుగర్స్ పై రైతాంగానికి భరోసా కల్పించి, సీఎం చంద్రబాబుతో కార్మిక కర్షకుల సమస్యలపై చర్చించి తక్షణమే 35 కోట్ల రూపాయలు తీసుకొచ్చి ఫ్యాక్టరీని ఆదుకోవాలని రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కర్షకులకు బకాయిలు చెల్లించాలని, గోవాడ సుగర్స్ ను గాడిలో పెట్టి, .. కార్మిక కర్షక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షంలో రైతులు కార్మికులతో షుగర్ ఫ్యాక్టరీని ముట్టడి చేస్తామని తెలియపరిచారు. లేనిచో కార్మిక, కర్షక కుటుంబాలతో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడి చేసి భారీ ఆందోళన జరుపుతామని,. .. దీనికి అధికార కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిందిగా తెలియజేశారు.